ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 18.04.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అకారణంగా సిజేరియన్ ప్రసవాలు చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచరించారు.

2. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ప్రధానమంత్రిని కోరారు.

3. మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన ఏసుక్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా గుడ్ ఫ్రై డే ను ఈరోజు క్రైస్తవులు భక్తి, శ్రద్దలతో జరుపుకుంటున్నారు.

4. కొన్ని చోట్ల అధిక ఉష్ణోగ్రతలు , కొన్ని చోట్ల వర్షాలతో తెలంగాణలో భిన్న వాతావరణం నెలకొంది.

**రాజ నర్సింహ**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని , అకారణంగా సిజేరియన్ ప్రసవాలు చేస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై కఠినచర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రైవేటు ఆస్పత్రులలో సీ-సెక్షన్ ప్రసవాలను కట్టడి చేయాలని , ఇందుకు సీ-సెక్షన్ ఆడిట్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఎండలు , అధిక ఉష్ణోగ్రతల వల్ల ఆసుపత్రుల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని , ఆస్పత్రులలో

ఫ్యాన్లు, కూలర్లు, అవసరమైనచోట ఏసీలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.
(DESK)

**కెటిఆర్**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ప్రధానమంత్రిని కోరారు. కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాల పైన , పర్యావరణ నిబంధనల అతిక్రమణ పైనా విచారణ చేపట్టాలని ఆయన కోరారు. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన 10 వేల కోట్ల రూపాయల ఆర్థిక మోసమని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక అవకతవకల అంశాన్ని కేంద్ర సాధికార కమిటీ ఇప్పటికే నిర్ధారించిందని , స్వతంత్ర విచారణకు కూడా సూచించిందని , అందువల్ల వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలిని తారక రామారావు డిమాండ్ చేశారు.
(DESK)

**జూపల్లి**

తెలంగాణ సంస్కృతి, చారిత్రక వైభవం చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రపంచ సుందరి పోటీల నిర్వహణపై మంత్రి నిన్న ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 20కి పైగా వేదికల్లో వివిధ కార్యక్రమాలు , వేడుకలు నిర్వహిస్తున్నందున ఆయా ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికార యంత్రాంగం సమష్టిగా పని చేయాలని మంత్రి సూచించారు.
(DESK)

**EAPCET:**

ఈనెల 29 నుంచి మే 4 వరకు జరిగే తెలంగాణ ఎప్ సెట్ పరీక్షలకు రేపటి నుంచి హాల్ టికెట్లు అందుబాటులోకి వస్తాయి. ఈనెల 29, 30 తేదిలలో అగ్రికల్చర్ , ఫార్మా ప్రవేశ పరీక్ష

జరుగుతుంది. మే 2 నుంచి 4 వరకు రోజు రెండు సెషన్లలో ఇంజనీరింగ్ పరీక్షలు జరుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రాంతాల్లోని 104 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తారు. అగ్రికల్చర్, ఫార్మా విద్యార్థులు రేపటి నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఇంజనీరింగ్ విభాగం హాల్ టికెట్లను ఈనెల 22వ తేది నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

డెస్క్

**జేఈఈ**

జేఈఈ మెయిన్స్ సెషన్ – 2 ఫైనల్ కీ ని ఈరోజు మధ్యాహ్నం 2 గంటల తర్వాత అందుబాటులో ఉంచుతామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. జేఈఈ మెయిన్స్ సెషన్ – 2 ఫైనల్ కీ ని ఎన్ టి ఏ నిన్ననే విడుదల చేసినప్పటికి , విడుదల చేసిన కొద్ది సేపటికే దానిని తొలగించింది. తిరిగి ఈ మధ్యాహ్నం విడుదల చేస్తామని స్పష్టత నిచ్చింది.

డెస్క్

**హెరిటేజ్ వాక్**

ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు హైదరాబాద్ చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహించారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఛైర్మన్ వేదకుమార్ ఈ వాక్ ను ప్రారంభించారు. పురాతన కట్టడాలు , చారిత్రక ఆనవాళ్లని, వాటిని భావి తరాలకు అందించవలసిన బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు. పెద్ద సంఖ్యలో యువతీ, యువకులు, విద్యార్థులు, వివిధ రంగాల వారు హెరిటేజ్ వాక్ లో పాల్గొన్నారు.

డెస్క్

**భగవద్గీత**

భగవద్గీతకు అరుదైన గుర్తింపు లభించింది. భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్య శాస్త్రానికి యునెస్కో మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్ లో చోటు దక్కింది. ఈ విషయాన్ని

వెల్లడిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన విషయమని అన్నారు.

(NSD)

**సిరిసిల్ల - బైట్**

గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా ఐసిడీఎస్ వేములవాడ ప్రాజెక్టు సిడిపివో సౌందర్య చెప్పారు. ఆమె ఆకాశవాణి ప్రతినిధి రాచర్ల లక్ష్మీనారాయణతో మాట్లాడుతూ ... ఈనెల 22 వరకు జరిగే పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా రోజుకు ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.

BYTE

పిటిసి, సిరిసిల్ల

BREAK

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరి న్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**గుడ్ ఫ్రైడే లీడ్**

మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన ఏసుక్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా గుడ్ ఫ్రై డే ను ఈరోజు క్రైస్తవులు భక్తి , శ్రద్దలతో జరుపుకుంటున్నారు. శిలువపై ఏసుక్రీస్తు పలికిన పలుకులను స్మరించుకుంటూ చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. హైదరాబాద్ , సికింద్రాబాద్ జంట నగరాలలోని చర్చిలలో గుడ్ ఫ్రైడే ప్రార్ధనలకు వేలాది మంది హాజరయ్యారు. మత బోధకులు గుడ్ ఫ్రై డే ప్రాముఖ్యతను వివరించారు. ఏసుక్రీస్తు శిలువ దృశ్యాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఇచ్చిన సందేశంలో ఏసుక్రీస్తు త్యాగాలను గుర్తు చేసుకున్నారు. క్రీస్తు బోధించిన సేవ , దయ, సోదరభావం ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

డెస్క్

**గుడ్ ఫ్రైడే జిల్లాలు**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వివిధ చర్చిలలో క్రైస్తవులు గుడ్ ఫ్రై డే ప్రార్థనలు నిర్వహించారు. 11 గంటల నుంచి శుభ శుక్రవార ఆరాధన నిర్వహిస్తున్నారు. శిలువపై ఏసు పలికిన ఏడు వాక్యాల ప్రాముఖ్యతను పాస్టర్ వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రై డే జరుపుకున్నారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి ఆర్ సి ఎం చర్చి వరకు శిలువ ధారణ చేసిన ఏసుక్రీస్తు పోస్టర్ తో భారీ ప్రదర్శన నిర్వహించారు. రాజన్న సిరిసిల్లా జిల్లాలోని సిరిసిల్ల , వేములవాడ, తదితర ప్రాంతాల్లో క్రైస్తవులు గుడ్ ఫ్రై డే ను భక్తి శ్రద్ధలతో పాటిస్తున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు.

పిటిసి, కరీంనగర్/కొత్తగూడెం/సిరిసిల్ల

**భద్రాద్రి- బైట్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక భద్రత అధికారి క్రాంతి కుమార్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై ఆయన ఆకాశవాణి ప్రతినిధి హరికృష్ణతో మాట్లాడుతూ...

BYTE

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**వాతావరణం**

తెలంగాణలో ఓ వైపు ఎండలు , మరోవైపు వానలతో భిన్న వాతావరణం నెలకొంది. ఈరోజు కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు , మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ

కేంద్రం పేర్కొంది. కాగా, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమరం భీమ్, జగిత్యాల, కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చని తెలిపింది. రాష్ట్రం మొత్తం మీద రాగల మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపీ రెండు నుండి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది.

(DESK)

**వర్షాలు**

నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. రెబ్బెన మండలంలో వడగళ్లు పడ్డాయి. ఈదురుగాలుల వల్ల పలు చోట్ల చెట్లు నేలకూలాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అయితే ఈ ఉదయానికి చాలా చోట్ల విద్యుత్ ను పునరుద్దరించారు. సంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో కూడా నిన్న సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. జరాసంఘం మండలం , కుప్పసాగర్ గ్రామ శివారులో పుడుగుపాటుకు 33 మేకలు మృతి చెందాయి.

పిటిసి, నల్గొండ, సంగారెడ్డి

**కుమురం భీం**

కుమురంభీం జిల్లాలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. ఈ నిధులతో మారుమూల గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులను పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

(DESK)

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లాలోని 27 మండలాలకు 1275 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 367 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో 102 ఇళ్లు బేస్ మెంట్ వరకు పూర్తి అయ్యాయి.

పిటిసి, సంగారెడ్డి

ఎండ్

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.